## కొత్త రచయితలు

# లవ్ స్టోరి

## లవ్ ఎట్ సక్సెస్

**'జీవితం సుఖ దుఃఖాల సంగమం' అన్నాడో మహానీయుడు. నా జీవితంలో సుఖాలను మినహాయిస్తే 75 శాతం దుఃఖం కలిగే సంఘటనలే వున్నాయి. అలా దుఃఖాలనే జీవితం నిండా నింపుకుంటానేమో అనే భయంలో వుంటున్న కాలంలోనే నా జీవితంలోకి ప్రవేశించింది ఆ అమ్మాయి. ఆ అమ్మాయి అంటే పదవ తరగతో, ఇంటర్మీడియెట్ చదివే అమ్మాయో కాదు ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న అమ్మాయే!**

ఒక ప్రముఖ దినపత్రికకు విలేఖరిగా పని చేస్తున్న నేను ప్రతి రోజూ నెక్కొండ నుండి వరంగల్ వెళ్ళి వార్తలను మా జిల్లా కార్యాలయంలో అందిచే వాడిని. ప్రతి రోజు లాగే ఆ రోజు కూడా వరంగల్ వెళ్ళు తుండగా ఆ అమ్మాయి రైల్లో కన్పించింది. ఆ తర్వాత వరుసగా ప్రతి రోజూ (ఆగివారాలు మినహాయించి) నేను ప్రయాణిస్తున్న ట్రైన్‌లోనే కనిపించేది. ప్రతిరోజూ ట్రైన్‌లో ఏదో విషయంపైన వాళ్ళ మిత్రురాళ్ళతో ఆమె ఎంతో తెలివిగా చర్చించేది. కొన్ని సార్లు కొందరు మిత్రురాళ్ళకు కొన్ని విషయాలపై సలహాలు ఇచ్చేది. అయితే కొన్నాళ్ళుగా ఆ అమ్మాయిని పరిశీలిస్తున్న నాకు ఒక రోజు నా మిత్రుడి కొడుకు (సంవత్సరంలోపు వయస్సు వాడు)కు ఫిట్స్ వస్తుండటంతో వరంగల్ తీసుకెళ్ళు తుండడంతో ట్రైన్‌లో కూడా ఫిట్స్ వస్తుండగా నేను ఆ బాబు అరి చేతులను మర్దించటం ప్రారంభించాను. ఎదురు సీట్‌లోని ఆ అమ్మాయి బాబు అరికాళ్ళను మర్దిస్తూ ఈ బాబును మండి బజార్‌లోని పిల్లల డాక్టర్ దగ్గరికి తీసికెళ్ళండని ఆ డాక్టర్, పేరు చెప్పడంతోనూ, ఆ బాబు పరిస్థితి పై ఆమె జాలిపడి ఆ బాబుకు ప్రాథమిక చికిత్స చేయడంతోను ఆ అమ్మాయిపై ఇంట్రస్ట్ అమె పేరు అడిగాను. తన పేరు 'పద్మజ' అని తను కేసముద్రం మండలంలోని ఒక గ్రామంలో స్పెషల్ టీచర్‌గా పని చేస్తున్నట్లు చెప్పి నాపేరు వివరాలు అడిగింది. నా పేరు, నేను విలేకరివనే విషయం చెప్పాను. ఆ మరుసటి రోజు ట్రైన్‌లో కన్పించిన ఆమె స్పెషల్ టీచర్‌ల సమస్యలను పరిశీలించి వార్తలు రాయాలని, తమ సమస్యలు చెప్పింది. ఒక వారం రోజుల్లో ఆ వార్త రాయగలనని చెప్పడంతో నా అడ్రస్ తీసుకుంది. ఆ తర్వాత నేను రాసిన వారి సమస్యలను చదివి ఎంతో ఉద్వేగంతో థ్యాంక్స్ చెబుతూ ఒక లెటర్ రాసింది. తన అడ్రస్ కు నేనూ లెటర్ రాశాను.

నా లెటర్‌కు ఒక వారం రోజులవరకూ జవాబు రాక పోవడంతో మరో లెటర్ రాశాను. ఆ తర్వాత నాలుగు రోజుల కనుకుంటూ ఓ లెటర్ రాసింది. అందులో తాను నా స్నేహాన్ని మరువ లేదని తనకు గత కొన్ని రోజులుగా జ్వరం వస్తుండడంతో లెటర్స్ రాయలేక పోయానని, జ్వరంలో మంచంపై వుండి కూడా నాకు లెటర్ రాయనందుకు చాలా బాధపడ్డానని, తను బాధ పడుతున్న దంతా రాసి తనకు వెంటనే లెటర్ రాయమని అడ్రస్ ఇచ్చింది. అయితే నేనూ ఓ నాలుగు రోజులు రిప్లై రాయక పోవడంతో మా టౌన్‌లోని మాకు తెలిసిన వారమ్మాయితో కబురు కూడా పంపింది. నేను వెంట వెంటనే రెండు లెటర్‌లు రాశాను.

ఆ తర్వాత ఆ అమ్మాయి రాసిన లెటర్‌ను నేను మరిచి పోలేకపోయాను. ఆ లెటర్‌లో ఇలా వుంది.

గౌరవనీయులైన రవిరాజ్ గారికి,

నేను ఎవరో మర్చి పోయినట్లున్నారు. జీవితంలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్న నేను కొన్ని రోజులుగా మిమ్మల్ని చూస్తూ మీపై ఒక అభిప్రాయాన్ని కల్గించుకున్నాను. చాలా చిన్న వయస్సులోనే పత్రికా విలేకరిఅయిన మీరు కొన్ని సమస్యలను (లెటర్స్ ద్వారా), విపులీకరించడం చూస్తే చాలా విషయాలలో మీకు ఎంత అవగాహన వుందో ఊహించుకుంటేనే ఎంతో సంతోషంగా వుంది. జీవితంమొత్తం కాలంలో మనం మనకంటూ సంపాదించుకునేది మంచి స్నేహితులని మాత్రమే. సమాజం-స్నేహితులు, మొదలగు ఎన్నో విషయాలపై మీకున్న అవగాహనను చూసి నేను ఆశ్చర్య పడుతున్నాను. గత కొద్ది రోజులుగా మిమ్మల్ని పరిశీలిస్తున్న నాకు మీరంటే ఓ విధమైన గౌరవ భావం కలుగుతూంది. ఎన్నో విషయాలపై మీతో ప్రత్యక్షంగా చర్చించ గలిగే అవకాశం ఎదురు చూస్తున్నాను. కాని నాకు అలాంటి అవకాశం రాకపోవడం వలన చాలా బాధ పడుతున్నాను. మీ మాటలను వింటుంటే ఎంతో హాయిగా అనిపిస్తుంటుంది. ఒక విషయాన్ని మీరు చెప్పగల రీతి, ఒక సమస్యను మీరు విశ్లేషించ గలిగే తీరు నన్ను మీ వైపు మొగ్గేలా చేస్తున్నాయి. మీరంటే గత కొద్ది కాలం నుండి ఏర్పడుతున్న ఇంట్రెస్టును బట్టే మిమ్మల్ని నేను ప్రేమిస్తున్నానేమో అనే సందేహం కలుగుతూంది. మీ మీద కలిగే ఈ ఇంట్రెస్ట్ ఒక వేళ ప్రేమ అయితే అంత కన్నా సంతోషం మరొకటి వుండదు. కాని నేను కొన్ని నిర్బంధ పరిస్థితుల వల్ల నా ప్రేమను విజయవంతంగా పెళ్ళిగా మార్చుకోగలనా లేదా అన్న అనుమానం నన్ను పట్టి పీడిస్తున్నది. మొత్తం మీద నేను తెలుసు కున్నది నాకు అర్థం అయిందీ ఏంటంటే మీరంటే నాకు చాలా ఇష్టం. మిమ్మల్ని చూడాలని, కలుసుకోవాలని, ఎన్నో విషయాలు చెప్పాలని ఎంతో ఆశగా వుంది. మీతో మాట్లాడి నా సమస్యలు అన్నీ మీకు చెప్పి, మీ సలహాలు, పాజిబుల్ అయితే సహాయాలు పొందాలనే ఆశ వున్నా అది నెరవేరుతుందో లేదోనని అనుమానం!

రవిరాజ్ గారూ!

సమస్యలను ఆత్మీయులకు చెప్పుకుంటే ఊరట కల్గుతుందని భావించే నేను నా సమస్యలని నాకు ఆత్మీయుడైన మీతో చెప్పుకోవాలని అను కోవడంలో తప్పులేదనుకుంటాను. వీలైనంత తొందరలో మనిద్దరం కలుసుకోవాలని నేను ఆశిస్తున్నాను. ఈ లెటర్ ముట్టగానే మనం కలుసుకునేందుకు మీరు అపాయింట్‌మెంట్ ఇస్తారని ఆశిస్తూ ఇవ్వాలని కోరుకుంటున్నాను. మీ లెటర్‌కై 'రవి'కై

రచయిత చిరునామా

**పద్మజా రవిరాజ్**

ఆంధ్రజ్యోతి విలేకరి
2-34 నెక్కొండ
వరంగల్ జిల్లా



వేచి చూసే 'పద్మా'న్నై ఎదురుచూస్తుంటాను.

ఇట్లు
మిమ్మల్నభిమానించే
పద్మజ

అని రాసింది ఆ లెటర్‌లో. నేను షాకయ్యాను. నా ఉద్దేశమూ ఆమెని కలుసుకోవాలనే. కాని కాగల కార్యం గంధర్వులే తీర్చినట్లు ఆమె నుండే ఆహ్వానం అందడంతో వెంటనే ప్రొసీడ్ అయ్యాను. ఆ తర్వాత వెంటనే లెటర్ రాశాను. కాని ఆమెని కలవ లేదు. నా లెటర్‌కు రిప్లై కూడా వెంటనే ఇచ్చింది.

రవిరాజ్ గారూ!

మీరు నన్ను మరిచిపోయి వుంటారను కున్నాను. కాని మరవకుండా లెటర్ కూడా రాసి నారనే ఆనందాన్ని నేను భరించలేకపోతున్నాను. నేను ఎంత జ్వరంలో వుండి ... మీకు లెటర్ రాశానో అంత ఆతృతతో మీ లెటర్ కోసం ఎదురు చూసాను. లెటర్ రాసే సమయంలో నాకున్న జ్వరం అంతా ఇంత కాదు-104 డిగ్రీల జ్వరం వుంది. అయినా ఒక్క క్షణం మిమ్మల్ని మరువలేక పోతున్నాను. నా జ్వరం గురించి మీకు తెలిస్తే మీరు వచ్చేవారని అనుకుంటుండేదాన్ని. కాని మీకెలా తెలుస్తుంది! జ్వరంలో వుండి ఏమీ తినకుండా నీరసంగా వుండి కూడా మీ గురించి ఆలోచిస్తుంటే నిద్ర వచ్చేది కాదు. మీ రూపం, మీ మాట ప్రతిక్షణం గుర్తొచ్చి వెంటనే మిమ్మల్ని కలవాలని అనుకుంటున్నాను. ఇక మిమ్మల్ని కలవకుండా వుండలేను. వెంటనే మిమ్మల్ని కలవాలి. నేనే తేదీ చెప్పితే ఈ లెటర్ ఏ రోజు అందుతుందో తెలీదు. అందుకే ఎంత లేటు అయినా ఈ లెటర్ 22వ తేదీన అందుతుంది కనుక ఆ మరుసటి రోజే మీరు మా యింటికి రండి. మా ఇంట్లో మీ గురించి చాలా ఆతృతగా ఎదురు చూస్తుంటాను. వెంటనే బయలుదేరండి.

మీ
పద్మజ

అని రాసింది. ఆ తర్వాత నేనూ ఆమెని కలిశాను. అప్పుడు తనకు పెళ్ళి నిర్ణయం గురించి ఇంట్లో అనుకుంటున్నట్లు చెప్పింది. నా నిర్ణయం అడిగింది. నేను ఆమె పెళ్ళి వార్త విని హడలిపోయాను. ఎంతో బాధపడి నేను తనని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నట్లు చెప్పాను.

ఆ తర్వాత క్రమంగా పెరిగి మా ప్రేమ మేము ఒక్క రోజు కూడా ఒకరిని మరొకరు చూసుకోకపోతే వుండలేకుండేవాళ్ళం. ఎంత కష్టం అయినా ఒకరినొకరం చూసుకుని మాట్లాడుకునే వాళ్ళం. అలా ట్రైన్‌లో పరిచయం అయిన మా ప్రేమ, మా ఇద్దరి భారీ శ్రమ కష్టాలతో పెద్దలను అంగీకరింపచేసుకోవడం నుండి పెద్దలే మా పెళ్ళి నిర్ణయం తీసుకునేట్లుగా మా ప్రేమను మలుచుకున్నాం.

మా ప్రేమను పెళ్ళి వరకూ తీసుకెళ్ళి విజయం చేసుకోగలమో లేదో నవే ఆమె భయం, ఎలాంటి అపజయాన్నీ భరించలేని నేను మా ప్రేమను కూడా విజయవంతం చేసుకునే అవకాశం వచ్చినందుకు ప్రస్తుతం ఇద్దరం ఆనందిస్తున్నాము.